




# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

గుంటూరు పల్నాడు

శుక్రవారం 05 డిసెంబర్ 2025 - పేజీలు 8


**పిటీఎం సాగుతుంది ఇలా..** 2024, డిసెంబరు 7న, 2025 జూలై 10న పాఠశాలల్లో పీటీఎంలు జరిగాయి. తాజాగా శుక్రవారం మూడోసారి సమావేశం చేపట్టేందుకు విద్యాశాఖ సన్నద్ధమవుతోంది. ఈనెల 5న ఉదయం 9గంటల నుంచి 9.30 గంటల మధ్యలో విద్యార్థులు, వారి తల్లిదం డ్రులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సామాజిక సేవ కులు పాఠశాలలకు హాజరవుతారు. 10.50 గంటల వరకు విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను ఉపాధ్యాయులు వివరిస్తారు. బోధనలో అవలంబిస్తున్న నూతన విధానాలను వీడియో రూపంలో ప్రదర్శిస్తారు. 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరిగే సమావేశంలో పిల్లల ప్రగతి నివేదికలు అందిస్తారు. ఇళ్లు, పాఠశాలల్లో విద్యార్థుల నడవడిక, వారి ప్రవర్తన, చదివే తీరు, పరీక్షల్లో మార్కులు, నైపుణ్యాలు తదితర అంశాలను చర్చిస్తారు.



# మెగా పి.టి.ఎం.తో.. పెరిగిన బాధ్యత, భారం..!

**- ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల్లో పెరిగిన బాధ్యత - సరిపడని నిధులు - ఉపాధ్యాయుల జేబుకు చిల్లు**



బొల్లవరంలో పిటిఎం లో చర్చ అనంతరం శిథిలావస్థలో ఉన్న భవనం కూల్చివేసిన దృశ్యం

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** గతంలో విద్యా కమిటీ, పాఠశాల యాజమాన్య కమిటీల పేరుతో తల్లిదండ్రుల సమావేశాలు జరిగేవి. కొన్ని చోట్ల కమిటీ చైర్మన్ లు, సభ్యులు రాకపోయినా తీర్మాన పుస్తకం ఇంటికి పంపించి సంతకాలు చేయించుకునేవారు. కొంతమంది ప్రధానోపాధ్యాయులు నిరక్షరాస్యులను కూడా కమిటీ చైర్మన్ లు ఎంపిక చేసి తూతూ మంత్రంగా నిర్వహించేవారు. పాఠశాలలో ఏం జరిగేదో అందరికీ తెలిసేది కాదు. కూటమి ప్రభుత్వం మెగా పేరెంట్ టీచర్ మీటింగు( పిటిఎం )లకు విధులు, నిధులను ఏర్పాటు చేసి ప్రణాళిక బద్ధంగా, పక్కాగా, విస్తృత ప్రచారంతో నిర్వహిస్తోంది.

2లో

## ఆర్.వి.ఆర్.లో కొలరిడో- 2025 పోస్టర్ ఆవిష్కరణ

**- విజేతలకు రూ.5 లక్షల నగదు బహుమతులు**




**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** తమ కళాశాలలో జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక మరియు క్రీడా మహోత్సవం "కొలరిడో -2025" ను ఈ నెల డిసెంబర్ 26 మరియు 27 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్నట్లు, దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తీసుకురావడమే ఈ మహోత్సవ ప్రధాన లక్ష్యమని ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు.

2లో

## 31అకడమిక్ ఇన్ స్ట్రక్టర్‌ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**- డిసెంబరు 5లోపు ఎంఈవో కార్యాలయంలో అందజేయాలి**
**-మండల విద్యాశాఖాధికారి వెల్లడి**

**మంగళగిరి, మేజర్ న్యూస్:** ప్రభుత్వ మండల పరిషత్, మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలల యందు అకడమిక్ ఇన్ స్ట్రక్టర్ ల నియామకానికిగానూ ప్రభుత్వం ఉత్తర్వులు మంజూరు చేసినట్టు మండల విద్యాశాఖాధికారి ఎన్.బాబు తెలిపారు. మంగళగిరి మండలంలో ఎస్.జి.టి.-1, స్కూల్ అసిస్టెంట్... తెలుగు -7, హిందీ- 5, ఇంగ్లిష్ -5, మ్యాథ్స్ -4, పీఎస్ -2, బి.ఎస్. -3, సోషల్ -4 అకడమిక్ ఇన్ స్ట్రక్టర్ పోస్టుల భర్తీకిగానూ అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను మంగళగిరిలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో డిసెంబరు 5వ తేదీలోపు సమర్పించాలని ఎంఈవో పేర్కొన్నారు. మంగళగిరి మండలంలో మొత్తం 31 అకడమిక్ ఇన్ స్ట్రక్టర్ ల పోస్టులు ఉన్నట్లు వెల్లడించారు. ఎంపికయిన వారికి

వివరాలు 2లో...

## అధికారులు సమన్వయంతో ప్రజలకు సేవలందించాలి

**- మంత్రి మనోహర్**




**తెనాలి, మేజర్ న్యూస్ :** గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్య స్థాపనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. తెనాలి నాజర్‌పేటలో నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని గురువారం ఆయన ప్రారంభించార. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలను ఒకే విభాగానికి తెచ్చేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు సేవలందించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 77 డీడీవో కార్యాలయాలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ సీఈవో జ్యోతిబస్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ విభాగంలో అనేక సంస్కరణలను ప్రభుత్వం తీసుకువస్తుందన్నారు. ఎంపీడీవో అత్తోట దీప్తి, తహశీల్దార్ గోపాలకృష్ణలు మాట్లాడుతూ హక్కుల గురించి అధికారులు మాట్లడే ముందు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ప్రజల్లో నమ్మకం కలిగిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. తెనాలి డీడీవో కుసుమ శ్రీదేవి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి మండల ప్రజా పరిషత్ విభాగంలో పదోన్నతులు నిలిచిపోయాయని చెప్పారు. వారందరికి ప్రస్తుతం పదోన్నతలు కల్పించడం అభినందనీయమన్నారు. తెనాలి డీడీవో పరిధిలో తెనాలి, పొన్నూరు, చేబ్రోలు, కాకుమాను, తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల, కొల్లిపర

2లో



## రెండో రోజు ఉద్భవ్-2025 సందడి

**- క్విజ్, అనుకరణ, హిందీ చర్చ, సంస్కృత శ్లోకాలు, కావ్య పద్, సంప్రదాయ నాటిక, నృత్య, సంగీత పోటీలు**

**- రెండో రోజులో భాగంగా మొత్తం 22 విభాగాలలో తమ నైపుణ్యాలను, ప్రతిభను ప్రదర్శించిన ఈఎంఆర్ఎస్ విద్యార్థులు**

మంగళగిరి, మేజర్ న్యూస్: గిరిజన విద్యార్థుల ప్రతిభను దేశవ్యాప్తంగా చాటి చెప్పాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరవ జాతీయ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ సొసైటీ సంప్రదాయ మరియు సంస్కృతీ కళా ఉత్సవం

2లో



# మెగా పిటిఎంతో... పెరిగిన బాధ్యత, భారం..!



మొదటి పేజీ తరువాయి

దీంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులలో బాధ్యత పెరిగింది. ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల ఉద్యోగులు, దాతల భాగస్వామ్యంతో మెగా పిటీఎం విద్యభివృద్ధిలో కీలకంగా మారింది. నేడు మూడో విడత సమావేశం జరగనుంది.

### పదవ తరగతి పరీక్షల సన్నద్ధతపై చర్చ

గత ఏడాది పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయిలో పల్నాడు జిల్లాకు అరుదైన గౌరవం దక్కింది. మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం ఒప్పిచర్ల జిల్లా పరిషత్ హైస్కూల్ లో చదువుతున్న విద్యార్థిని పావని చంద్రికకు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 600 మార్కులకు గాను 598 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. ఈ విజయంతో ఈ ఏడాది కూడా ఉత్తమ ఫలితాలు సాధించేందుకు జిల్లా విద్యాధికారులు కృషి చేస్తున్నారు. ఈ మేరకు ఉపాధ్యాయులు వందరోజుల ప్రణాళికను రూపొందించారు. ఈ వంద రోజుల్లో విద్యార్థులు ఏ విధంగా టెన్త్ పరీక్షలకు సిద్ధం కావాలి. ఎలా చదవాలి.. తదితర అంశాలను ప్రత్యేకంగా ఈ మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో చర్చించనున్నారు.

### 3 వ పిటిఎంకు నిధుల విడుదల

**సత్తెనపల్లి మండల పరిధిలో రెండవ విడత రు.2,18,200 ల నిధులు విడుదలయ్యాయి. 3 వ విడత 89 పాఠశాలలకు గాను 87 పాఠశాల్లలకు, రు.216000/- నిమిత్తం విడుదల అయ్యింది. ఆయా పాఠశాలలో 9135 విద్యార్థులు ఉన్నారు. రెండు ఎయిడెడ్ పాఠశాలకు కూడా తర్వాత ప్రభుత్వం విధులు మంజూరు చేసే ఆలోచనలో ఉంది. - ఎంఈఓ-1, శ్రీనివాసరావు, సత్తెనపల్లి.**

### మెగా పిటిఎం లతో...

గతంలో కంటే ఉపాధ్యాయులలో సమావేశ నిర్వహణ పట్ల బాధ్యత పెరిగింది. తల్లిదండ్రుల హాజరు పెరిగింది. పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను, పనితీరును, నిధుల విడుదలను తెలుసుకునేందుకు అవకాశం మెరుగుపడింది. పాఠశాలలో దీర్ఘకాలిక సమస్యల పై కూడా కమిటీ, అధికారులు, ప్రజాప్రతినిధులు, దాతల సమక్షంలో చర్చ జరుగుతుంది. చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి దాతలు వెంటనే స్పందిస్తున్నారు. ముప్పాళ్ళ మండలం బొల్లవరం గ్రామంలో దీర్ఘ కాలింగా కునారిల్లుతున్న పాఠశాల భవనంపై రెండో విడత పిటిఎంలో చర్చ జరిగింది. సత్వరం అధికారులు స్పందించారు. ఆ భవనాలు కూల్చివేసి



విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేయించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ తెలిపారు.. ఇలాంటి తక్షణ ప్రయోజనా లు కలుగుతున్నాయి.

### ఉపాధ్యాయులపై నిధుల భారం

మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలకు నిధుల సమస్య వెంటాడుతుంది. ఈ కార్యక్రమం నిర్వహణకు కొంతమంది ఉపాధ్యాయులు తమ సొంత నగదును వెచ్చించాల్సి వస్తుంది. ఈ కార్యక్రమానికి విద్యార్థుల సంఖ్యను బట్టి నిధులు మంజూరవుతాయి. వాటితో పీటీఎం నిర్వహించొచ్చు. మెగా పేరెంట్స్,టీచర్స్ సమావేశం రోజున భోజనాలు , స్నాక్స్ , టెంట్లు ఏర్పాటుకు కనీసం రూ.ఐదు వేల నుంచి రూ.8 వేల వరకు అవసరమవుతున్నాయి. ఈ మొత్తాన్ని ఉపాధ్యాయులు భరించాల్సి వస్తోందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు చెబుతున్నారు. ఉపాధ్యాయుల సంఖ్యను బట్టి ఒక్కొక్కరూ రూ. 500 నుంచి రూ.1000 వేసుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి సరిపడా నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**మాచర్ల మేజర్ న్యూస్ :** మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్ స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి లబ్ధిదారులకు గురువారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. 46 మంది లబ్ధిదారులకు రూ. 38 లక్షల, 70 వేలు విలువ చేసే నగదు చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ గవర్నర్ రోశయ్య వర్ధంతి

**తెనాలి, మేజర్ న్యూస్:** మాజీ గవర్నర్, ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి తెనాలిలో గురువారం ఘనంగా నిర్వహించారు. తెనాలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇంచార్జి డాక్టర్ చందు సాంబశివుడు రోశయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. రాజకీయాల్లో అజాత శత్రువుగా రోశయ్య అందించిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెనాలి టౌన్ ప్రెసిడెంట్ పొన్నూరు నాగ సూర్య శేశిధర్ రావు తెనాలి టౌన్ ఉపాధ్యక్షుడు గుర్రపు ద్వారకా శ్రీనివాస్ పెనుగొండ శివకుమార్ కృష్ణ పోలేరు శంకర్ అఖిల్ శ్రీను కార్తీక్ మల్లిఖార్జున రావు పాల్గొన్నారు.





## గుండెపోటుతో హెూంగార్డు మృతి

పిడుగురాళ్ల మేజర్ : 2 పట్టణానికి చెందిన గౌరీ ప్రభాకర్ కొన్నేళ్లుగా లెనిన్ నగర్ లో నివాసం ఉంటూ ఉద్యోగరీత్యా గుంటూరు పరిసర ప్రాంతాల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఉండేవాడు గురువారం ఉదయం న హఠాత్తుగా గుండెనొప్పి రావడంతో పట్టణంలో ప్రైవేట్ హాస్పిటల్ కి చేరి వైద్యం తీసుకుంటుండగా హఠాత్తుగా గుండె నొప్పితో మరణించడం జరిగింది. మృతునికి ఒక కుమారుడు కలదు.

## ఆర్.వి.ఆర్.లో కొలరిడో- 2025
# పోస్టర్ ఆవిష్కరణ

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా గురువారం "కొలరిడో-2025" పోస్టర్ ను, ఆన్లైన్ నమోదు ప్రక్రియకు సంబంధించిన వెబ్సైట్ను కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల సిబ్బంది, కల్చరల్ కమిటీ సభ్యులు మరియు విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. జాతీయ స్థాయిలో నిర్వహించబడుతున్న ఈ పోటీల్లో సాంకేతిక, సాంస్కృతిక మరియు క్రీడా విభాగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు దేశ నలుమూలల నుండి పాల్గొనడం ఆనందకరమని, విజేతలుగా నిలిచిన విద్యార్థులకు రూ. 5 లక్షల వరకు నగదు బహుమతులు, మెమెంటోలు మరియు సర్టిఫికెట్లు అందజేయబడనున్నట్లు కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ తెలిపారు. విద్యార్థుల నూతన ఆవిష్కరణలకు, సాంస్కృతిక కళలకు, క్రీడలకు ఈ మహోత్సవం ఒక అద్భుత వేదికగా నిలుస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన విద్యార్థులు కళాశాల ప్రత్యేక వెబ్సైట్ https://rvrjcce.ac.in/colorido2K%25/ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో, కళాశాల అకడమిక్ అండ్ ఆర్డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి. శ్రీనివాసరావు, కల్చరల్ కమిటీ కన్వీనర్ రంగరాయ చౌదరి, కమిటీ సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండోరోజు ఉద్భవ్-2025 సందడి

మొదటి పేజీ తరువాయి



ఉద్భవ్-2025 లో రెండవ రోజు భాగంగా ఉదయం 10 గం.ల నుంచి సాయంత్రం 4.30 గం.ల వరకు విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గిరిజన ప్రాంతాల విభిన్న సంస్కృతులను, చారిత్రాత్మిక నేపధ్యాలను, కళలను ఒకే వేధిక పై వైవిధ్యభరితమైన రీతిలో ప్రదర్శించి భారతదేశం యొక్క ఔనత్యాన్ని చాటిచెప్పారు. కార్యక్రమంలో భాగంగా కృష్ణ జింక ప్రధాన వేదికపై ఉదయం జూనియర్ విభాగంలో నాటిక పోటీలు ఉద్భవ్ ఆడిటోరియం లో సీనియర్ విభాగంలో దేశంలోని వివిధ ప్రాంతాల యొక్క శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు జరిగాయి. ఉద్భవ్-2025 లో మొదటి రోజు బుధవారం నాడు 18 విభాగాలు, రెండవ రోజు గురువారం నాడు 22 విభాగాలలో పోటీలను నిర్వహించారు. చివరి రోజు శుక్రవారం నాడు 9 విభాగాలలో పోటీలను నిర్వహించనున్నట్లు, మొత్తంగా 49 విభాగాల పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రదర్శనతో విజేతలుగా నిలిచిన వారికీ బహుమతులు ప్రధానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలియచేసారు.






### స్వాతంత్ర సమర స్ఫూర్తిని, దేశభక్తిని ఉద్బోదించిన నాటిక ప్రదర్శన పోటీలు

వివిధ రాష్ట్రాలకు చెందిన గిరిజన ప్రాంతాలకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుల పోరటాలు, దేశభక్తిలు మరియు ప్రముఖ చరిత్రకారులు, గిరిజన తెగల యోధులు, ప్రముఖ రాజకీయ నాయకుల జీవిత చరిత్రలతో సీనియర్ విభాగం నాటిక పోటీల ప్రదర్శన కొనసాగింది. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన తెగల హక్కుల కోసం జరిగిన పోరటాలలో ప్రాణత్యాగాలు చేసిన యోదుల జీవితగాధలు, గిరిజన సంక్షేమం కోసం, సామాజిక దూరచారాలు రూపమాపటానికి పాటుపడిన మహెూన్నత వ్యక్తుల జీవిత చరిత్రలోని అనేక ఘట్టాలను అప్పటి పరిస్థితులను వివరించేలా సెటింగ్స్, వస్త్రధారణతో ప్రదర్శనలు ఆద్యంతం కొనసాగాయి. ఈ కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి గౌతమీ, నెస్ట్ సహాయ కార్యదర్శి బిపిన్ రాటురి, రంపచోడవరం ఐ టి డీ ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ స్మరన్ రాజ్, ఇతర గిరిజన సంక్షేమ శాఖ, ఎన్ ఇఎస్ టి ఎస్ ఉన్నతాధికారులు పర్యవేక్షించారు.

## అధికారులు సమన్వయంతో ప్రజలకు సేవలందించాలి

మొదటి పేజీ తరువాయి

మండలాలతో పాటు గ్రామసచివాలయాలు ఉంటాయన్నారు. అనంతరం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్లో మంత్రి మనోహర్, డీడీవో కుసుమ శ్రీదేవిలు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి పార్ధసారధి, పలువురు పంచాయతీ రాజ్, మండల ప్రజా పరిషత్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## 31అకడమిక్ ఇన్ స్ట్రక్టర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

మొదటి పేజీ తరువాయి

ఎస్.జి.టి. పోస్టుకు నెలకు రూ.10వేలు, స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ) పోస్టుకు రూ.12,500 గౌరవ వేతనం ఉంటుందని తెలిపారు. ఈ పోస్టులకు ప్రధానంగా స్థానికులకు ప్రాధాన్యం వుంటుందని ఎంఈవో ఎన్.బాబు పేర్కొన్నారు. అదనపు సమాచారం కోసం మంగళగిరిలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

# కార్పోరేట్ల దగ్గర ఉన్న ధనం ప్రజలకు ఇప్పించాలి

-సిపిఐ వందేళ్ల పండుగ కనీవినీ ఎరుగని విధంగా నిర్వహణ
-11 ఏళ్ల లో మోడీ రూ.కోటి లక్షలు విదేశాలకు తరలించారు
-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య



**దాచేపల్లి, మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భవించి వందేళ్ళు పూర్తైన సందర్భంగా తెలంగాణ లోని ఖమ్మం పట్టణంలో జనవరి 18 వ తేదీన వందేళ్ల పండగ కార్యక్రమాన్ని కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సిపిఐ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి జి.ఈశ్వరయ్య తెలిపారు.పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం లోని నారాయణపురం సిపిఐ కళ్యాణ మంటపం లో గురువారం పార్టీ జిల్లా సర్వసభ్య సమావేశానికి ఈశ్వరయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సర్వసభ్య సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో కమ్యూనిస్టులు నడిపిన ఉద్యమాల వలన ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు చేకూరటంతో పాటు ఎన్నో సాంఘిక దురాచారాలను రూపు మాపాయని ఈశ్వరయ్య పేర్కొన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వందేళ్ళు పూర్తైన సందర్భంగా వందేళ్ల పండుగ పేరుతో వచ్చే జనవరి 18 వ తేదీన తెలంగాణ లోని ఖమ్మం పట్టణంలో కనీవినీ ఎరుగని రీతిలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈశ్వరయ్య తెలిపారు.వాస్తవానికి డిసెంబరు 26 వ తేదీన నిర్వహించాల్సి ఉండగా తెలంగాణ లో స్థానిక ఎన్నికల నేపథ్యంలో 2026 జనవరి 18 కి వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు.దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమానికి 5 లక్షల మంది హాజరవుతారని, వారిలో లక్షమంది మెరికల్లాంటి యువకులతో ఖమ్మం పట్టణంలో కవాతు నిర్వహిస్తామని,ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా నుండి భారీ ఎత్తున పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.తాము అధికారంలోకి వస్తే అవినీతి ని రూపుమాపుతామని ప్రగల్భాలు పలికిన నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన ఈ 11 ఏళ్ల లో సుమారు కోటి లక్షల కోట్ల రూపాయలను విదేశాలకు తరలించారని విమర్శలు గుప్పించారు.దేశ సంపద అంతా కార్పోరేట్ల కు దోచిపెట్టాడన్నారు.తాము అధికారంలోకి వస్తే స్విస్ బ్యాంక్ లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి తెప్పించి, దేశం లోని ఒక్కొక్క కుటుంబానికి రూ.15 లక్షలు పంచుతామని ప్రగల్భాలు పలికిన మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్,జిఎస్టీ పేరుతో ప్రజల వద్ద నుండి లక్షల కోట్లు దోచుకొని కార్పోరేట్ లకు దోచి పెట్టాడన్నారు.ఆ తాను లో ముక్క అయిన రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేసి పేద విద్యార్థులకు వైద్య విద్య ను అందని ద్రాక్ష పండుగా మారుస్తున్నారని ఈశ్వరయ్య దుయ్యబట్టారు.ప్రతి పక్షంలో ఉండగా విద్యుత్ ఛార్జీలు పెంపు పై జగన్మోహన్ రెడ్డి ని విమర్శించిన చంద్రబాబు అధికారంలోకి రాగానే ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై 1250 కోట్ల రూపాయల భారం వేశారని విమర్శలు సంధించారు.అధికారం కోసం జగన్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అందరూ ఒక్కటేనని ఈశ్వరయ్య విమర్శించారు.ఈ దేశం లో కేవలం కమ్యూనిస్ట్ పార్టీల ఉద్యమాల వలనే ప్రజలకు న్యాయం జరిగిందని ఈ సందర్భంగా ఈశ్వరయ్య స్పష్టం చేశారు.అంతకు ముందు దాచేపల్లి బస్టాండ్ వద్ద ఈశ్వరయ్య కు ఘనస్వాగతం పలికిన సిపిఐ కార్యకర్తలు, నాయకులు ర్యాలీ గా సభా ప్రాంగణం వద్దకు తీసుకువెళ్ళారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఇన్చార్జి అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్,సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్,కాసా రాంబాబు, జిల్లా ఎఐటియుసి అధ్యక్షులు కొమెర వెంకట్రావు, జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి నిర్మల, గురజాల, మాచర్ల నియోజకవర్గాల కార్యదర్శులు మందపాటి రమణా రెడ్డి, శ్రీనివాస రెడ్డి,సిపిఐ మండల నాయకులు బుర్రి కృష్ణా రెడ్డి, వేముల వెంకటరెడ్డి,తెలనాకుల సత్యనారాయణ, పత్తిపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## గురజాలలో డివిజనల్ కార్యాలయం ప్రారంభించిన కలెక్టర్


**గురజాల మేజర్ న్యూస్ :** గురజాలలోని పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ లో నూతనంగా నిర్మించిన డివిజనల్ కార్యాలయాన్ని గురువారం పలనాటి జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్ల ప్రారంభించారు రాష్ట్ర వ్యాప్తంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వర్చువల్ గా ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గురజాల ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు ఆర్డీఓ మురళీకృష్ణ డి ఎల్ పి ఓ గుర్రు నాయక్ స్థానిక తాసిల్దార్ ఎన్ దుర్గేష్ ఆర్డీఓ వి మురళీకృష్ణ మరియు కమిషనర్ పాల్గొన్నారు.

## పాతపాట అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే యరపతినేని, కలెక్టర్ ఎస్పీ



**గురజాల మేజర్ న్యూస్ :** పాత పా టీ అమ్మవారి తిరుణాల సందర్భంగా విచ్చేసిన నరసరావుపేట జిల్లా కలెక్టర్ ఎస్పీ మరియు గురజాల ఎమ్మెల్యే ఎరపతినేని గణ స్తోత్రం లభించింది పాతపాట అమ్మవారి 227వ తిరుణాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ శుక్లా. ఎస్పీ మరియు గురజాల ఎమ్మెల్యే . ఈ కార్యక్రమంలో మండల నాయకులు నేలవెల్లి బొల్లయ్య శ్రీరామ్ మూర్తి అడపాశీను మండల నాయకులు జమ్మూ గుంపుల లక్ష్మీనారాయణ టౌన్ ప్రెసిడెంట్ ఆకుల పిచ్చయ్య గుప్తా మరియు టౌన్ నాయకులు పాల్గొన్నారు.

## 30 అడుగుల ఎత్తులో కరెంటు భారీ క్రిస్మస్ స్టార్. మాజీ ఎంపీటీసీ కోటేశ్వరరావు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్త గణేశుని పాడు గ్రామంలో మాజీ ఎంపీటీసీ బి కోటేశ్వరరావు క్రిస్మస్ పండగను పురస్కరించుకొని గత 20 సంవత్సరాల నుండి విద్యుత్ లైటింగ్ తో భూమి నుండి 30 అడుగుల ఎత్తులో భారీ క్రిస్మస్ స్టార్ ను ఏర్పాటు చేశారు. పల్నాడు జిల్లాలోని, గురజాల నియోజకవర్గం లో ఇంత పెద్ద కరెంటు లైటింగ్ తో భారీ క్రిస్మస్ స్టార్ ను ప్రజలు ఎక్కడ చూసి ఉండరు. పండగల సమయంలో సింగరాయపాలెం తండాలోని సింగరొట్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం కు లైటింగ్, కొత్త గణేష్ పాడు లో హిందూ దేవాలయాల కూడా కొన్నిసార్లు ఉచితంగా లైటింగ్ వేస్తుంటాడు. గ్రామస్తులు తోపాటు మండల,నియోజక వర్గ ప్రజలు ఇంత పెద్ద స్టార్ ఏర్పాటు చేసిన బి.కోటేశ్వరరావు కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## వైసిపి అలజడులు సృష్టించాలనుకుంటే సహించేది లేదు

– మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

మాచర్ల మేజర్ న్యూస్: నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పినప్పుడే ఘనమైనా అభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం స్థానిక నెహ్రూనగర్ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ సమస్యల పై దాదాపు 30 అర్జీలను ప్రజలు అందజేయగా.., వాటిని పరిశీలించి, సంబంధిత అధికారులను పరిష్కరించాల్సిందిగా జూలకంటి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసీపీ అలజడులు సృష్టించాలని చూస్తుందని, అటువంటి చర్యలను సహించేది లేదు అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## మాంసాహారం వద్దు శాఖాహారమే ముద్దు అంటూ ర్యాలీ

**గురజాల మేజర్ న్యూస్ :** మానవులకు సంపూర్ణ ఆరోగ్యం కోసం శాఖాహారమే ఉత్తమమని చెబుతూ లుంబి నీ పిరమిడ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం గురజాలలో శాఖాహార మద్దతుదారులు నిర్వహించారు మూగజీవాలను చంపే హక్కు ఎవరికీ లేదు అంటూ నినాదాలు చేస్తూ ప్రధాన రహదారుల్లో ముందుకు సాగారు ప్రతి ఒక్కరూ శాఖాహారాన్ని తినేందుకు ప్రయత్నించాలని కోరారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించాలి

– కలెక్టర్‌ను ఆదేశించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** సీజనల్ వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు, ఎరువుల లభ్యత, సీజనల్ వ్యాధుల నియంత్రణ ఇతర ప్రాధాన్య ఆరోగ్య అంశాలు, పాజిటివ్ పబ్లిక్ పెరస్పెన్, డాక్యుమెంట్ అఫోర్డ్ ఫర్ ఏజెంట్ స్పేస్ తదితర అంశాలపై గురువారం ఏపి సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎక్కడా గోనె సంచులు కొరత లేకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి వేగవతంగా ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని, రైతుల నుండి ఫిర్యాదులు రాకూడదని స్పష్టం చేశారు. ఎరువుల కొరత రాకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. స్క్రబ్ టైఫస్ వ్యాధిపై స్టాండర్డ్ గైడ్లెన్స్ జారీ చేసినట్టు తెలిపారు. టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు.వాటర్ బోర్న్, వెక్టార్ బోర్న్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఫుడ్ బోర్న్ సంబంధిత వ్యాధులపై ఫుడ్ సేఫ్టీ విభాగం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.రెగ్యులర్ ఫుడ్ టెస్టులు అన్ని వసతి గృహాలు, ఇతర చోట్ల వంటశాలలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి టెస్టులు నిర్వహించాలని ప్రతి శనివారం డ్రై డే నిర్వహించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేసామని, ఎటువంటి సమస్యలు లేవని తెలిపారు. సీజనల్ వ్యాధులు పై ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశామని అన్నారు. వసతి గృహాల్లో ఆహార పదార్థాలు తయారులో అత్యంత శ్రద్ధ వహించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా అవధూత అయోధ్య స్వామి ఆశ్రమంలో దత్తజయంతి వేడుకలు

పెదకూరపాడు మేజర్ న్యూస్: మండల పరిధిలోని 75త్యాళ్ళూరు గ్రామంలో శ్రీ అవధూత అయోధ్యస్వామి ఆశ్రమంలో గురువారం దత్త జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.వేకువ జామున శ్రీఅయోధ్యస్వామివారికి పంచామృత అభిషేకము నిర్వహించారు.భక్తులచే సామూహిక అనఘావ్రతం స్వతంత్రభారతి జరిపించారు.మహానివేదన,అనంతరం మధ్యాహ్న హారతి నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు.కార్యక్రమాన్ని నిర్వాహకులు తాటికోటేశ్వరమ్మ రామకృష్ణ పర్యవేక్షించారు.

# సేవా మార్గంలో జనసేన యువ నేత జొన్నా రాజేష్

**- విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ**

**మంగళగిరి, మేజర్ న్యూస్:** జనసేన నాయకులు, పల్లెటూరు ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ జొన్న రాజేష్ జన్మదిన సందర్భంగా ఉండవల్లి హరిజనవాడ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు, నోటు పుస్తకాలు, స్టేషనరీ అందజేశారు. సిబ్బందికి భోజనాలు ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా చీరాల జనసేన పార్టీ ఇంచార్జ్, శ్రీశైలం దేవస్థానం బోర్డు మెంబర్ ఆలా అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జొన్న రాజేష్ కు శాలువ కప్పి సత్కరించి పవన్ కళ్యాణ్ ఆశయాలతో సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఉండవల్లి హైస్కూల్ లో జరిగిన కార్యక్రమంలో ఐరన్ బుక్ షెల్ఫ్ లు అందజేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి అటవీ ప్రాంతాన్ని పెంచాలన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా జొన్న రాజేష్ స్కూల్ పిల్లలతో మొక్కలు నాటడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉండవల్లి గ్రామ పెద్దలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తోట సాంబశివరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దాసరి కృష్ణ, జనసేన పార్టీ ఐటీ రాష్ట్ర కోఆర్డినేటర్ చవ్వాకుల కోటేష్ బాబు, తాడేపల్లి మండల కార్యదర్శి చాముండేశ్వరి దేవి, తెలుగుదేశం గ్రామ అధ్యక్షులు వంగ నరేంద్ర తెలుగుదేశం నాయకులు గాదె శ్రీనివాసరావు, జొన్న శ్రీనివాస్, టీడీపీ కొలనుకొండ గ్రామ అధ్యక్షులు కంచర్ల రంగారావు, జనసేన నేతలు గాజుల సాయి సురేష్, మారిశెట్టి గోపి



కిషోర్, గాజుల తేజ, దాసరి దుర్గ మల్లేశ్వరరావు, స్కూలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మంగళగిరి నియోజకవర్గ జనసేన నాయకులు జొన్న రాజేష్ జన్మదినోత్సవం సందర్భంగా నగరంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కేకు కట్ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ యువ నాయకుడు జొన్న రాజేష్ కు జనసేనాని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశీస్సులు ఉన్నాయని అన్నారు. తాడేపల్లి పట్టణ రూరల్ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలతో పాటు పార్టీని పటిష్టపరుస్తున్నారని, రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి పార్టీకి మంచి పేరు తీసుకు రావాలని కోరారు.. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చిట్టెం అవినాష్, పర్వతం మధు, మెండె నవీన్,ఉదయ్ శంకర్, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

### కాపు సంఘం ఆధ్వర్యంలో...

జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు జొన్న రాజేష్ పుట్టిన రోజు వేడుకలను గురువారం కాపు సంఘ రాష్ట్ర నాయకులు తోట సాంబశివరావు ఆధ్వర్యంలో నగరంలోని గౌతమ బుద్ధ రోడ్డు లో బంగ్లా వద్ద ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ టిడిపి నాయకులు రంగిశెట్టి నరేంద్ర (బాబి) హాజరై రాజేష్ చేత కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జొన్న రాజేష్ జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, మరో వైపు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటున్నారని అన్నారు. రాజేష్ మరిన్ని పుట్టిన రోజులు జరుపు కోవాలని, ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు అనుగ్రహించాలని ఆకాంక్షిస్తూ జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు మిరియాల సత్యనారాయణ, నిమ్మల నాగేశ్వరరావు, కోన మల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



## కొణిజేటి రోశయ్య సేవలు నిరుపమానం

**- వామ్ రాష్ట్ర విభాగ్ అధ్యక్షుడు దేవతి భగవన్నారాయణ**
**- రోశయ్య వర్ధంతి సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ**

మంగళగిరి, మేజర్ న్యూస్: ఆర్యవైశ్య ప్రముఖులు కొణిజేటి రోశయ్య తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గానూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా విశేష సేవలందించారని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ (వామ్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగ్ అధ్యక్షుడు దేవతి భగవన్నారాయణ పేర్కొన్నారు. భీష్మాచార్య డాక్టర్ కొణిజేటి రోశయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా గురువారం ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో తన నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో భగవన్నారాయణతోపాటు వామ్ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గాదంశెట్టి సుజాత, వామ్ అదనపు కార్యదర్శి మాజేటి సూర్యవేణుగోపాలకృష్ణశ్రేష్ఠి, లక్ష్మీనరసింహ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు మేకల మోహనరావు, వామ్ ప్రతినిధులు గాదంశెట్టి రామకృష్ణ, మద్ది భాగ్యలక్ష్మి, పసుమర్తి మురళీకృష్ణ, నేరెళ్ల లక్ష్మణరావు, భోజనపల్లి తాండవకృష్ణ, గార్లపాటి శ్రీనివాసరావు, నల్లగొండ మల్లికార్జునరావు తదితరులు పాల్గొని దివంగత నేత రోశయ్య దేశానికి అందించిన విశిష్ట సేవలను మననం చేసుకున్నారు. తొలుత రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి వామ్ ప్రతినిధులు ఘన నివాళులు అర్పించారు. అనంతరం రోశయ్య జ్ఞాపకార్థం పలువురు మహిళలకు చీరలు పంపిణీచేశారు.

## భీఫ్ మార్కెట్ తరలింపు హెచ్చరిక బోర్డులు తొలగించిన గుర్తు తెలియని వ్యక్తులు

**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ పట్టణంలో బహిరంగ జంతు వధ నిలువరించలేకపోతున్న మున్సిపల్ అధికారులు. ప్రభుత్వ చీఫ్ విప్ ఆదేశాలతో 10 లక్ష లతో కబేలా వద్ద భీఫ్ మార్కెట్ కీ స్టాల్స్ అధికారులు సిద్ధం చేశారు. పెనంలో నుండి సమస్య పొయ్యి లో పడ్డట్టు సబ్ ఇనస్పెక్టర్ స్థాయి అధికారి ప్రతి బుధవారం, గురువారం, శనివారం, ఆదివారం మెయిన్ రోడ్ లో జంతు వధ జరుగకుండా చలిలో చలి మంట లు వేసుకుని చలి కాచుకుంటూ కాపలా కాస్తున్నారు ఈ పోలీస్ పహారా కాపలాకు సమీపంలో జంతు వధ జరుగుతుంది. మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు బుధవారం తొలగించిన గుర్తు తెలియని వ్యక్తులు సీ సీ కెమెరా లు ఉన్నా పట్టించుకోకుండా హెచ్చరిక బోర్డులు తొలగింపు చేశారు.








## విజ్ఞాన్ నిరుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** విజ్ఞాన్ నిరుల మహిళా కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చిన పలకలూరు గ్రామంలో వారం రోజులుగా ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక సేవా శిబిరం జరుగుతోంది. గురువారం చిన పలకలూరు గ్రామం లో మొక్కలు నాటే కార్యక్రమం మరియు స్వచ్ఛ భారత్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాధిక తెలిపారు. ఈ సందర్భంగా చిన పలకలూరు గ్రామ అభివృద్ధిలో ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు ముందుండటం అభినందనీయమని వారు పేర్కొన్నారు. దీన్లో భాగం సుమారు వందకు పైగా మొక్కలు నాటినట్లు ఆమె తెలిపారు. గ్రామస్తులు విద్యార్థుల సేవాభావాన్ని అభినందిస్తూ, కార్యక్రమాలకు పూర్తి సహకారం అందించనున్నట్టు తెలిపారు. కళాశాల ఎన్ ఎస్ ఎస్ అధికారిణి డాక్టర్ హెచ్. భవాని ఈ కార్యక్రమానికి సమన్వయ కర్త గా వ్యవహరిస్తున్నారు.



## సాయి మందిరంలో దత్త హోమం

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి శ్రీ భగవాన్ సత్య షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీ దత్తాత్రేయ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం మందిరం ఆధ్వర్యంలో శ్రీ దేవి సమేత దత్తాత్రేయస్వామి వారి హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందిరం నిర్వాహకులు పాతూరి శ్రీనివాసరావు, శ్రీమతి రాధిక దంపతులు, శ్రీమతి పాతూరి సుధారాణి హోమ పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. మందిరం నిర్వాహకురాలు శ్రీమతి సుధారాణి మాట్లాడారు. దక్షిణామూర్తి ప్రథమ గురువు అంటారని, ఆ తర్వాత దత్తాత్రేయ స్వామి వారే గురువు అన్నారు. దక్షిణామూర్తి మాదిరిగానే మౌనంలోనే భక్తులకు దత్తాత్రేయస్వామి జ్ఞానోపదేశం చేశారన్నారు. సామాన్య గృహస్తులు యోగంలో ఏ విధంగా మోక్షాన్ని చేరుకోవాలో దత్తాత్రేయస్వామి వారిని అనుసరించడం వల్ల తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తబృందం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది.

## గాన గంధర్వుడు ఘంటసాల 103వ జయంతి

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** గాన గంధర్వుడు ఘంటసాల 103వ జయంతి వేడుకలు పిడుగురాళ్లలో రాగసుధా కళాపరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. రాగసుధా కళాపరిషత్ ఆఫీసు నుండి ఐలాండ్ సెంటర్ వరకు ఘంటసాల అమర్ రహే అనే నినాదంతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఐలాండ్ సెంటర్ లోని ఘంటసాల విగ్రహానికి రాగ సుధా కళాపరిషత్తు సభ్యులు, అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి సమీపంలోని మాజీ ముఖ్యమంత్రి కొంజేటి రోశయ్య విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాగ సుధా కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ..తెలుగు పాటకు, పద్యానికి జవాన్ని, జీవాన్ని ప్రసాదించి అజరామరం కావించిన కారణజన్ముడు, గానయోగి, శాశ్వత యశోధనుడు గంటసాల వెంకటేశ్వరరావు అన్నారు. తెలుగు పద్యాన్ని,పాటని రాగ ప్రవాహం నుంచీ, నవ్యంగా భవ్యంగా, రసమయంగా, భావాత్మకంగా దారి మళ్ళించినవారు ఘంటసాల



అన్నారు.టీడీపీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు పాండురంగ శ్రీను మాట్లాడుతూ..దకవి భావాన్నీ, అంతర్మనోభావాన్ని పూర్తిగా గ్రహించి హృద్యంగా, అనవద్యంగా, అపూర్వంగా తమ మధుర గలమును పలికించిన వారు గంటసాల అన్నారు. తూనుగుంట్ల శ్రీను మాట్లాడుతూ.. కవుల అక్షర రచనకు, సంగీత దర్శకుల స్వర రచనకూ తమ గానముతో పూర్తి న్యాయం చేస్తూ వారికి శాశ్వితకీర్తి కల్పించిన మహా గాయకులు ఘంటసాల అన్నారు. వడ్లమూడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఘంటసాల వారి జయంతి సందర్భంగా ఆ నాదోపాసకునికి, నాదబ్రహ్మకు, గానయోగికి శతకోటి వందనాలు అర్పిస్తున్నారు పిడుగురాళ్ల రాగసుధా కళా పరిషత్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో కరాలపాటి సుబ్బారావు, కుంచాల సాంబయ్య, చిట్టిప్రోలు కోటేశ్వరరావు, బత్తుల దాసు, కొరబండి అంతోని రాజు,జామి సుకుమార్ రాగసుధా కళాపరిషత్తు సభ్యులు, ఘంటసాల అభిమానులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి




**మంగళగిరి మేజర్ న్యూస్ :** నెల్లూరు జిల్లాలో సీపీఎం నాయకులు, ప్రజా కళాకారులు పెంచలయ్య హత్యను ఖండిస్తూ గురువారం మంగళగిరి పట్టణంలో గల మిద్దె సెంటర్లో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ...గంజాయి నిర్మూలనకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గంజాయి మాఫియా పై, పెంచలయ్య హత్య పైన ప్రభుత్వ స్పందన బాగా లేదన్నారు. నెల్లూరులో గంజాయి గ్యాంగ్ పెంచలయ్యను హత్య చేయడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హోం మంత్రి అనిత స్పందించలేదని అన్నారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పనిచేసిన పెంచలయ్య హత్యకు గురైతే కనీసం మాట్లాడకపోవడం అన్యాయమని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గంజాయి మాఫియాకు బలైన పెంచలయ్య కుటుంబానికి న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్ లాల్, జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, జెవి రాఘవులు, పిల్లలమర్రి బాలకృష్ణ, ఎం చలపతిరావు, డివైఎఫ్ఐ నాయకులు ఎస్ గణేష్, ఎం నాగేశ్వరావు, ఎం బాలాజీ, మహిళా సంఘం నాయకురాలు మీరావలి, వివిధ ప్రజాసంఘాల నాయకులు డి రామారావు, టి హేమ సుందరరావు, ఎస్ కోటేశ్వరరావు, కే వెంకటేశ్వర్లు, కే నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు నివాళులు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలోని స్థానిక ఐలాండ్ సెంటర్ వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తమిళనాడు మాజీ గవర్నర్ కొనిజేటి రోశయ్య 4వ వర్ధంతి వేడుకలు పిడుగురాళ్ల పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పట్టణ ఆర్యవైశ్య నాయకులు భవనాసి యల్లారావు ఆధ్వర్యంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం, వైసిపి పార్టీ అధ్యక్షులు మాదాల కిరణ్ అధ్యక్షతన ఆర్యవైశ్యులతో కలిసి వారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భవనాసి యల్లారావు మాట్లాడుతూ.. ఆర్యవైశ్య కులంలో పుట్టి ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఏకైక వ్యక్తి కీర్తిశేషులు రోశయ్య అన్నారు. ఆయన తమిళనాడు గవర్నర్ గా, ఉమ్మడి ఆంధ్రరాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ముఖ్యమంత్రి పదవికి వన్నె తెచ్చారన్నారు. ఆర్థిక మంత్రిగా 16 సార్లు శాసనసభ బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యదన్నారు. ఆరు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఎన్నో మహోన్నతమైన సేవలు అందించిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి పట్టణానికి చెందిన ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ జూనియర్ కళాశాల జాబ్ మేళ లో ఎంపికలు




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జాబు మేళా నిర్వహించడం జరిగింది. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ.తమ్మాజి రావు తెలియపరిచారు. ఈ రోజు గురువారం గవర్నమెంట్ జూనియర్ కళాశాల, పల్నాడు జిల్లా లోని నిరుద్యోగులకు జాబ్ డ్రైవ్ ను నిర్వింహించడం జరిగింది. ఈ జాబ్ డ్రైవ్ కు 10 కంపెనీలు హాజరు కాగా 282 మంది హాజరుఅయ్యారు. అందులో 113 మంది ఉద్యోగాలకు ఏంపిక అయ్యారని తెలియజేసినారు. ఈ జాబ్ మేళాకు ముఖ్య అతిధి, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ యం.వెంకటనరసయ్య మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ వారు ఈ జాబ్ మేళ ను పిడుగురాళ్ళలో నిర్వహించడం చాలా సంతోషకరం అని తెలియజేశారు. నియామక పత్రలు అందుకున్న యువతకు అభినందలు తెలుపుతూ వారిని మరిన్ని ఉన్నత శిఖరాలను అందుకునే విధంగా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని తెలియచెసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది, జిల్లా ఉద్యోగ కల్పనా అధికారి యం. రవీంద్ర నాయక్, పిడుగురాళ్ళ స్కిల్ హబ్ కోఆర్డినేటర్ పి శ్రీకాంత్,కిరణ్, రమ్య మస్తాన్, కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు






**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక కేసానుపల్లిలోని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎన్.ఎస్ యూనిట్ ఆద్వర్యంలో వారం రోజుల స్పెషల్ క్యాంప్ లో భాగంగా కనపర్రు గ్రామంలో గురువారం స్కూల్ విద్యార్దులకు ఆటల పోటీలను నిర్వహించా మని కళాశాల ప్రిన్సిపాల్ డా. జి నాగమల్లేశ్వర రావు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కనపర్రు జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.మోహన రెడ్డి పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరుబయట ఆడే ఆటలు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తా యని పేర్కొన్నారు. విద్యార్దులు తరగతి గదులకే పరిమితం కాకుండా సువిశాల మైన ఆట స్థలము లలో గేమ్స్లో పాల్గొనే లాగా ప్రోత్సహించాలని తల్లితండ్రులకు సూచించా రు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జి నాగమల్లేశ్వర రావు మాట్లాడుతూ ఆటలు మానసిక వికాసాన్ని పెంపొం దింపజేయడంతో పాటుగా నూతన మరియు క్రొత్త విషయాలను నేర్చుకోవడానికి సహాయపడతాయని తెలియజేసారు. నేటితరం చిన్న పిల్లలు మరియు స్కూల్ విద్యార్దులు పెక్కు శాతం మంది స్మార్ట్ ఫోన్ లోని గేమ్స్ కి అలవాటు పడ్డారని, దాని వలన అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నా యని తెలిపారు. వివిధ రకాల ఆటలను పరిచయం చేసి, ప్లేగ్రౌండ్ లో గేమ్స్ ఆడేలా చిన్న పిల్లలు మరియు స్కూల్ విద్యార్దులకు ప్రోత్స హించడానికే ఈ ఆటల పోటీల ను నిర్వహించా మని ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్.ఎన్. ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ హెచ్. గంగాధర రావు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కనపర్రు జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల టీచర్లు, ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్.ఎన్.ఎస్ వాలంటీర్లు, జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల విద్యార్దులు మరియు కనపర్రు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నాగసరపు రామారావు 13వ వర్ధంతి సంస్మరణ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు






**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట లోని శ్రీ సుబ్బరాయ, నారాయణ కళాశాల మాజీ సెక్రటరీ మరియు కర స్పాండెంట్ నాగసరపు రామారావు 13వ వర్ధంతి సందర్భంగా కళాశాలలో గురువారం సంస్మరణ సభ నిర్వహించా రు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. ప్రస్తుత కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్, నరసరా వుపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బ రాయ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, అధ్యాపకేత ర సిబ్బంది పాల్గొని రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను కళాశాల పూర్వ విద్యార్థినని, నాగసరపు రామారావు జీవితం అందరికీ ఆదర్శమ ని అన్నారు. ఆయ నకు ఇందిరా ప్రియదర్శిని అవార్డు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి ప్రతిభా పురస్కారం లభించినట్లు గుర్తు చేశారు. కమిటీ సభ్యులు బొలిశెట్టి రామమోహన రావు, కూని శెట్టి లక్ష్మయ్య, వక్కలగడ్డ కోటేశ్వర రావు, బత్తుల వెంకట మురళీధర రావు, తాడేపల్లి వెంకట భావన్నారాయణ, ఊటుకూరి రంజిత్ కుమార్, పెనుగొండ ప్రభాకర్, వైస్ ప్రిన్సిపల్ డా. పి. శ్రీనివాస సాయి తదితరులు పాల్గొని రామా రావు సేవలను కొనియాడారు. నరసరావుపేట ప్రము ఖులు, కళాశాల పూర్వ విద్యార్థులు, రిటైర్డ్ ప్రిన్సి పాల్స్ ఎం.ఆర్.కె. మూర్తి, పి. రామాంజనేయులు, లెక్చరర్లు ఆర్. రామసు బ్బయ్య, సిద్ధేశ్వర రావు, వై. రాజారెడ్డి, కె. పాండురంగారావు, అధ్యాపకులు, అధ్యాప కేతర సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం.ఎస్. సుధీర్ పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ : దాంట్ల వారి పాలెం గ్రామానికి చెందిన లబ్ధిదారునికి రూ.30,080 చెక్కు అందజేత




**నూజెండ్ల మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి (CM Relief Fund) నుంచి లబ్ధిదారునికి ఆర్థిక సాయం అందింది. నూజెండ్ల మండలం, దాట్లవారిపాలెం గ్రామానికి చెందిన మోటకట్ల రమణ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఈ చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్కు దరఖాస్తు చేసుకోగా, ఆయనకు ?30,080 మొత్తాన్ని మంజూరు చేశారు. ఈ మేరకు, మంజూరైన చెక్కును బుధవారం వినుకొండలో అందజేశారు. వినుకొండ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) జివి ఆంజనేయులు గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీ కృష్ణ యాదవ్ చేతుల మీదుగా మోటకట్ల రమణకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా, లబ్ధిదారులు మోటకట్ల రమణ ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా లభించిన ఆర్థిక సాయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు యోగేశ్వరరావు, దాంట్ల వారి పాలెం గ్రామ టిడిపి నాయకులు ఆళ్ల గురువారెడ్డి, మద్ది రెడ్డి కేశవరెడ్డి , మక్కెళ్ళ పెద్ద వెంకటరావు, భవనం నాగిరెడ్డి పాల్గొన్నారు.

# నిర్దేశించిన ప్రాంతాల్లోని వ్యాపారాలు నిర్వహించాలి

## – డీఎస్పీ జనార్ధనరావు



**తెనాలి మేజర్ న్యూస్ :** తోపుడు బండ్లపై వ్యాపారాల నిర్వాహకులు పోలీసులు, మున్సిపల్ అధికారులు నిర్ధేశించిన ప్రాంతాల్లోనే వ్యాపారాలు చేసుకోవాలని డీఎస్పీ బి. జనార్ధనరావు ఆదేశించారు. పట్టణంలో తోపుడుబండ్లపై వ్యాపారాలు నిర్వహిస్తున్న చిరు వ్యాపారులకు డీఎస్పీ గురువారం కౌన్సిలింగ్ నిర్వహించారు. పట్టణ వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్ పోలీస్స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పలు చోట్ల రోడ్లపై తోపుడుబండ్లపై వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని పట్టణ వన్ టౌన్ సీఐ వి. మల్లికార్జునరావు ఆధ్వర్యంలో స్టేషన్కు పిలిపించారు. వారితో డిఎస్పి మాట్లాడారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై వ్యాపారాలు తగవని హెచ్చరించారు. నిర్దేశించిన ప్రాంతంలో మాత్రమే వ్యాపారాలు నిర్వహించి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలకు సహకరించాల్సిందిగా వారిని కోరారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, వ్యాపారులు పాల్గొన్నారు.

# వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ ను ప్రారంభించిన

## – ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం లింగంగుంట్ల గ్రామం లో బాలవికాస్ సంస్థ ఏర్పాటు చేసిన అత్యాధు నిక వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ను గురువారం శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథి గా పాల్గొని ప్రారంభిం చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛమైన తాగునీరు ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి మూలస్తం భమని, ఈ ప్లాంట్ ద్వారా లింగంగుంట్ల సహా పరిసర గ్రామాల ప్రజలకు కలుషి త రహిత నీరు అందే అవకాశం కలుగుతుందని తెలిపారు. బాలవికాస్ సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో చేపడు తున్న సేవా కార్యక్రమాలను ఆయన కొనియా డారు. ఈ కార్యక్రమంలో లింగంగుంట్ల గ్రామ పెద్దలు, బాలవికాస్ సంస్థ ప్రతినిధులు, స్థానిక తెదేపా నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ శారదానికేతనము మరో వెయ్యేళ్ళు కొనసాగాలి

## తమ్మారెడ్డి భరద్వాజ, చలనచిత్ర నిర్మాత, దర్శకులు




**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** నూరు సంవత్సరాల చరిత్ర గల శ్రీ శారదానికేతనము నందు విద్యనభ్యసిస్తున్న విద్యార్థినుల భవిష్యత్తు గురించి ప్రభుత్వాలు, నగర పెద్దలు ఆలోచన చేసి మరో వెయ్యేళ్ళు పాటు కొనసాగేలా చర్యలు చేపట్టాలని చలనచిత్ర నిర్మాత, దర్శకులు తమ్మారెడ్డి భరద్వాజ పిలుపునిచ్చారు. ఈనెల 4న శ్రీ శారదానికేతనము ప్రాంగణలో కీ.శే. ఉన్నవ లక్ష్మీనారాయణ 148వ జయంతిని పురస్కరించుకొని అమరావతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాలపల్లి నవలా దినోత్సవ కార్యక్రమానికి జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మా ధనుంజయ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తమ్మారెడ్డి భరద్వాజ ప్రసంగిస్తూ ఆనాటి సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితులకు అద్దం పట్టేలా మాలపల్లి నవలను ఉన్నవ లక్ష్మీనారాయణ రచించారని, ఆ రోజుల్లో ఉన్నతమైన ఆశయాలతో ఉన్నవ దంపతులు స్థాపించిన శ్రీ శారదానికేతనము భావితరాలకు సేవలందించేలా ప్రభుత్వాలు, సేవా తత్పరులు సహకారం అందించాలని కోరారు. మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ ఉన్నవ లక్ష్మీనారాయణ ఒక మహర్షి అని, 103 ఏళ్ల క్రితమే నాటి సమాజంలో వేళ్ళూనుకుపోయిన రుగ్మతులను, లోపాలను స్పృసిస్తూ తన నవలకు మాలపల్లి అని పేరు పెట్టడం సాహసం అని కొనియాడారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ ఉన్నవ లక్ష్మీనారాయణ, లక్ష్మీ బాయమ్మ లాంటి మహానుభావులను స్మరించుకునేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ వాళ్లు చేసిన సేవలను, కృషిని తెలియజేస్తూ ముందుకెళ్లాలన్నారు. శ్రీ శారదానికేతనము కరస్పాండెంట్ టి. శ్రీనివాసరావు ప్రసంగిస్తూ మహిళల అభ్యున్నతికై ఉన్నవ దంపతులు స్థాపించిన పాఠశాల దాతల సహకారంతో ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమ ప్రారంభంలో ఉన్నవ దంపతుల చిత్రపటానికి అతిధుల చేతుల మీదుగా పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భాగంగా మాలపల్లి నవలా విశిష్టతను తెలియపరుస్తూ విద్యార్థులు చేసిన ఉపన్యాసం, ప్రదర్శించిన స్కిట్ సభికులను అలరించాయి. ఈ మాలపల్లి నవలా దినోత్సవ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త డి.ఏ.ఆర్. సుబ్రహ్మణ్యం, ఉన్నవ కుటుంబ సభ్యురాలు హేమ, కళాశాల ప్రిన్సిపాల్ డా॥ పి. కోటి రత్నం, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్. ఉషా కుమారి, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, విశ్రాంత అడిషనల్ ఎస్పీ కె. వి. చలపతిరావు, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి, మానవత నేత మేకల రామారావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# రోగుల పట్ల వైద్యులు అనుచితంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవు



## వైద్యురాలిపై చర్యలకు ఉన్నతాధికారులకు నివేదిస్తాం పల్నాడు డిసిహెచ్ఓ ప్రసూన

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ఏరియా వైద్యశాలలో దురదృష్టకర సంఘటన జరిగింది. మీడియా ద్వారా మా దృష్టికి వచ్చింది. గర్భిణీ స్త్రీ పట్ల అనుచితంగా ప్రవర్తించిన వైద్యురాలిపై చర్యలకు ఉన్నతాధికారులకు నివేదిస్తున్నామని, భవిష్యత్తులో ఇలా జరగకుండా చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా డిసిహెచ్ఓ ప్రసూన పేర్కొన్నారు . వైద్యశాలలో జరిగిన ఓ సంఘటనపై సామాజిక మాధ్యమాలలో వైద్యురాలి, రోగి బంధువుల ఆడియోలు బయటికి రావటంతో అధికారుల ఆదేశాల మేరకు ప్రసూన ఆకస్మిక తనిఖీ చేశారు. జరిగిన సంఘటన వివరాలు..బెల్లంకొండకు చెందిన షేక్ అస్మా (24) అనే గర్భిణికి మంగళవారం రాత్రి ఉమ్మనీరు పోతుండటంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని, వెంటనే చూడాలని వేడుకున్నారు. కానీ, విధి నిర్వహణలో ఉండాల్సిన డాక్టర్ అరుణ.. కనీసం పేషెంట్ ను చూడకుండానే ఆసుపత్రిలో ఇంక్యుబేటర్ లేదు. ఒకవేళ బిడ్డకు ఏమైనా అయితే మాకు సంబంధం లేదని పేపర్ మీద రాసిస్తేనే వచ్చి ఆపరేషన్ చేస్తా.. లేదంటే లేదు" అంటూ తెగేసి చెప్పారు. ఆపదలో ఆదుకుంటారని వస్తే, ముందే చావు



ఒప్పందం అడిగిన వైద్యురాలి తీరు చూసి కుటుంబ సభ్యులు హతాశులయ్యారు. డాక్టర్ మొండికేయడంతో చేసేదిలేక, కుటుంబ సభ్యులు అస్మాను పిడుగురాళ్లలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు వెంటనే స్పందించి ఆపరేషన్ చేయడంతో తల్లీబిడ్డ క్షేమంగా బయటపడ్డారు. ప్రైవేటు ఆసుపత్రిలో సాధ్యమైనది. ప్రభుత్వ వైద్యురాలు సత్వరం స్పందించి ఉంటే మాకు ఆర్థిక భారం ఆందోళన తగ్గేవని రోగి బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనపై విచారించేందుకు వచ్చిన ప్రసూన మాట్లాడుతూ ఏరియా వైద్యశాలలో హాస్పిటల్ లో జరిగిన సంఘటనలో కొన్ని తప్పిదాలు ఉన్నాయి. సిబ్బంది తోటి, డాక్టర్స్ తోటి మాట్లాడటం జరిగింది. పేషెంట్ల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కొన్ని సూచనలు ఇచ్చాము. భవిష్యత్తులో ఇలాంటి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం. జరిగిన సంఘటనపై సూపరిండెంట్ లక్ష్మణరావుతో కూడా మాట్లాడాము. సిసి కెమెరాలను కూడా పరిశీలిస్తున్నాము. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ తాడేపల్లి వారికి రిపోర్టు అందించడం జరుగుతుందని ప్రసూన తెలిపారు

# రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి, రైతు ప్రగతే రాష్ట్ర ప్రగతి




**వినుకొండ మేజర్ న్యూస్ :** డిమాండ్ ఆధారిత పంటలతో మెరుగైన ఆదాయ మార్గాలు, ఉద్యాన పంటల కేంద్రంగా మార్చడమే లక్ష్యం ,ఎమ్మెల్యేగా వచ్చే వేతనం రైతులు, దివ్యాంగులకే ఖర్చు రైతు విజ్ఞాన యాత్ర ప్రారంభంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి. రైతు ప్రగతే రాష్ట్రప్రగతి అన్న నమ్మకం, నినాదంతోనే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. ముఖ్యమం త్రి కలలుగంటున్న స్వర్ణాంధ్ర సాధనకు అదే తొలి మెట్టుగా పేర్కొన్నారు. వినుకొండను హార్టీక ల్చర్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. వినుకొండ నియోజకవర్గంలోని రైతులు గురువారం ఉద్యాన విజ్ఞాన యాత్రకు తరలివెళ్లారు. యాత్ర వాహనాలను ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు జెండా ఊపి ప్రారంభించారు. ఉద్యాన రైతుల విజ్ఞాన యాత్రలో భాగంగా ఏలూరు జిల్లా పెదవేగి, జంగారెడ్డిగూడెంలో 2 రోజు ల పాటు పామాయిల్ తోటలు సందర్శించనున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఉద్యానపంటల ద్వారా రైతులకు ఎకరాకు రూ. లక్ష నుంచి లక్షన్నర వరకు ఆదాయం వస్తోందని అవే అవకాశాలు మిలిగిన రైతులు కూడా అందిపుచ్చుకోవాలన్నారు. కూరగాయ పంటల్లోనూ ఎకరాకు రూ. 2-3 లక్షల ఆదాయం వస్తోందని విజ్ఞానయాత్రల ద్వారా ఆయా అంశాలపై అవగా హన పెంచుకోవాలని కోరారు. 40 నుంచి 50వేల ఎకరాల్లో ఉద్యాన పంటల్ని ప్రోత్సహించడం ద్వారా వినుకొండను కూడా ఒక హార్టీకల్చర్ హబ్‌గా తీర్చిదిద్దాలని సంకల్పంగా పెట్టుకున్నామ న్నారు. పామాయిల్ పంట ద్వారా 30 ఏళ్లపాటు స్థిరమైన ఆదాయం వస్తుందని, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో అది నిరూపణైందన్నారు. అందుకోసం ఇకపై ఎమ్మెల్యేగా ప్రతి నెలా వచ్చే జీతాన్ని రైతు విజ్ఞాన యాత్రలు, దివ్యాంగులు, నియోజకవర్గాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లే అవకాశాలకు ఖర్చు పెట్టాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో శివశక్తి ఫౌండేషన్ ద్వారా కూడా ఇలాంటి పంటల్ని ప్రోత్సహిస్తామని తెలిపారు. వరి వంటి సాధారణ పంటలతో తక్కువ ఆదాయం వస్తోన్న నేపథ్య ంలో డిమాండ్ ఆధారిత పంటలవైపు మారడం అనివార్యమని రైతులు గుర్తించాలని సూచించా రు. 90%రాయితీతో డ్రిప్, రాయితీపై డ్రోన్లు, యంత్రపరికరాల పథకాల్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. రైతుబాగు కోసం చంద్రబాబు తెచ్చిన పంచసూత్రాలతో తప్పక విజయం సాధిస్తా మన్నారు. గత ప్రభుత్వం గుడ్డెద్దు చేలో పడ్డట్టుగా రైతుల్ని నిర్లక్ష్యం చేయడమే కాక పథకాలు, రుణాలు ఎగ్గొట్టారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో మాత్రం దిగుబడులు పెంచే అగ్రిటెక్‌పై దృష్టి పెట్టి పనిచేస్తున్నామని, ఏఐని కూడా ఉపయోగించుకుంటామన్నారు. ఈ సందర్భంగానే దివ్యాంగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన వరాలపై హర్షం వ్యక్తం చేశారు చీఫ్‌విప్ జీవీ. ఉచితబస్సు ప్రయాణం, సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అర్బన్ హౌసింగ్‌లో గ్రౌండ్‌ఫ్లోర్ దివ్యాంగులకు కేటాయించడం చాలా గొప్ప విషయం అన్నారు. దివ్యాంగ విద్యార్థుల కు ఉపకారవేతనాలతో పాటు ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వడం చాలామంచి విషయమన్నారు. జనసేన నాయకులు శ్రీనివాసరావు, అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దివంగత కొనిజేటి రోశయ్య కి నివాళులర్పించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేనేజర్ న్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా వినుకొండ పట్టణం, నరసరావుపేట రోడ్డులో గల కొణిజేటి రోశయ్య విగ్రహానికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జీవీ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్రానికి, దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఆయన నిస్వార్థ సేవలు, ఆర్థిక క్రమశిక్షణ, సుదీర్ఘ రాజకీయ అనుభవం నేటి తరానికి ఆదర్శనీయం అని పేర్కొన్నారు. రోశయ్య కృషిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీనివాసరావు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ చైర్మన్ పై అభియోగం కొట్టివేత



**తెనాలి, మేజర్ న్యూస్ :** ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెనీ క్రిస్టిన పై మంద్రు సరళ కుమారి మోపిన అభియోగాన్ని తెనాలి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ బుధవారం త్రోసి పుచ్చింది . 2022 లో జడ్పిటిసి ఎన్నికలలో పోటీ చేస్తున్న క్రిస్టిన పై సరళ కుమారి చేసిన ఫిర్యాదులో ఆమె ఎస్సీ కాదని, నలుగురు సంతానమని అభియోగం మోపింది. ఈ మేరకు విచారించిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి న్యాయాధికారి పవన్ కుమార్ సరళ కుమారి పిటిషన్ ను త్రోసి పుచ్చారు.

# మంగళగిరి కోర్టులో లొంగిపోయిన కురగల్లు పీఏసీఎస్ సీఈఓ రమేష్ బాబు

**మంగళగిరి, మేజర్ న్యూస్:** నకిలీ ఫిక్సిడ్ డిపాజిట్ పత్రాలతో రైతులను మోసగించిన కురగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సీఈఓ రమేష్ బాబు గురువారం మంగళగిరి కోర్టులో లొంగిపోయారు. మంగళగిరి, కురగల్లు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో రైతులకు చెందిన ఫిక్సిడ్ డిపాజిట్ ల వ్యవహారం లో సుమారు రూ. 10 కోట్ల అవినీతికి పాల్పడ్డాడు. దీంతో రైతులు ఇటీవల కేంద్ర సహకార బ్యాంకు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. తమకు జరిగిన మోసం పై మంగళగిరి , కురగల్లు సొసైటీ చైర్మన్లు మంగళగిరి పట్టణ, రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సిసిఆర్సిఎస్ కమిషనర్ ఆదేశాల మేరకు గుంటూరు డివిజనల్ కో-ఆపరేటివ్ ఆఫీస్ అధికారులు కూడా మంగళగిరి పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయడంతో రమేష్ పై ఆ పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసులు నమోదు చేశారు. సంబంధిత అధికారులు ఘటనపై విచారణ చేస్తున్న తరుణంలో సీఈఓ రమేష్ గురువారం తన లాయర్ తో మంగళగిరి కోర్టుకు వచ్చి లొంగిపోయాడు. మంగళగిరి న్యాయస్థానం నిందితుడు రమేష్ కు 14 రోజులు రిమాండ్ విధించడంతో జిల్లా జైలుకు తరలించారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్కు హాజరైన అధికారులు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం రాష్ట్ర డిప్యూటీ సీఎం పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో మాచవరం మండల స్థాయి అధికారులు,గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ భవనాలను వర్చువల్ గా ప్రారంభించారు . వైస్ ఎంపీపీ చల్లగుండ్ల లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రతి మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై తెలుసుకున్నారు . గ్రామాల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారని డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు ఐసిడిఎస్ సూపర్వైజర్లు వెంకట్ లక్ష్మి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు సచివాలయం సిబ్బంది ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పెదవడ్లపూడిలో ధాన్యం కొనుగోలు ప్రారంభం



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలో రైతు సేవ కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ కార్యక్రమాన్ని ప్రారంభించి, రైతుల నుంచి స్వీకరించిన తొలి ధాన్య లోడ్‌ను ఆత్మకూరు శంకర్ మిల్ కు పంపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన అన్నారు.. ఎలాంటి అవరోధాలూ లేకుండా చేర్చేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో తూకములు, బస్తాలు, తేమ శాతం పరీక్ష పరికరాలు వంటి సదుపాయాలను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జె. శైలజ రాణి మాట్లాడుతూ, రైతులు శుద్ధమైన, తక్కువ తేమశాతం ఉన్న ధాన్యం తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు లియేళ్ళలి శివరామయ్య, మాదల రమేష్ బాబు, కనపాల ఆనంద్ సాగర్, మొద్దుకూరి రమేష్,జాలాది సందీప్, పత్రా శ్రీనివాసరావు, అందుగుల అబ్రహం, రైతు భరోసా సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి జరగాలి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో ప్రశాంత వాతా వరణం నెలకొల్పినప్పుడే ఘనమైనా అభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానం దరెడ్డి అన్నారు గురువారం స్థానిక నెహ్రూనగర్ టిడిపి కార్యాల యంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ సమస్యల పై దాదాపు 30 అర్జీలను ప్రజలు అందజేయగా వాటిని పరిశీలించి, సంబంధిత అధికారులను పరిష్కరించాల్సిందిగా జూలకంటి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసీపీ అలజడులు సృష్టించాలని చూస్తుందని, అటువంటి చర్యలను సహించేది లేదు అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక



1.సిహెచ్.వెంకటరమణ 2.రత్నకుమారి 3.యామిని 4.స్వరూపదేవి

**దాచేపల్లి, మేజర్ న్యూస్:** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ దాచేపల్లి మండల నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది.గురువారం సాయంత్రం దాచేపల్లి నారాయణపురం లోని యూటీఎఫ్ కార్యాలయం లో జరిగిన యూటీఎఫ్ సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేసినట్లు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వట్టెపు నాగేశ్వరరావు తెలిపారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారానికి యూటీఫ్ నిరంతరం కృషి చేస్తుందని,కావున ఉపాధ్యాయులు అందరూ యూటీఎఫ్ లో సభ్యులు గా చేరి సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వం ఉపాధ్యాయులు కి ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలు ని వెంటనే చెల్లించాలని,బోధనేతర పనుల నుండి మినహాయింపు ఇవ్వాలని,పి ఆర్ సి ని ప్రకటించాలని కోరారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుక న్నారు.ఎన్నికల పరిశీలకులు గా టి.అరుణ్ కుమార్ వ్యహరి ంచారు.ఈ కార్యక్రమంలో కెవి .శ్రీనివాసరావు, రాంబాబు, మస్తాన్ వలి, మోజేష్, సురేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గంగౌరవ అధ్యక్షులుగానాగెండ్లయేషయ్య,పి.రాజారావు అధ్యక్షులు.షేక్‌నాగూల్‌మీరా ,సహధ్యక్షులు.వి.ఎం.రత్నకుమారి,సహధ్యక్షు రాలు.టి.ఆనంద్ కుమార్, ప్రధాన కార్యదర్శి.ఎల్.వాసుదేవరావుఅదనపు ప్రధానకార్యదర్శి. జి.వి.శ్రీని వాసరావు,కోశాధికారియు.సుబ్బలక్ష్మి, అదనపుకార్యదర్శి.జి. స్వరూప దేవి మ హిళా కార్యదర్శి.సిహెచ్.వెంకట రమణ,మహిళా కార్యదర్శి, ఎం. యామిని దేవి, మహిళా కార్యదర్శులు గా ఎన్నికైనట్లు నాగేశ్వరరావు తెలిపారు.

## సర్వేయర్ ను సన్మానించిన తహసిల్దార్



**మాచర్ల మేజర్ న్యూస్ :** గురజాల డివిజన్ పరిధిలో సర్వేయర్ ల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలలో గురజాల డివిజన్ పరిధిలోని జిల్లా ప్రెసిడెంట్ గా పిడుగురాళ్ల మండల సర్వేయర్ వెంకటేశ్వర్లను ఎన్నుకున్నారు అదేవిధంగా ఉపాధ్యక్షుడిగా మాచర్ల మండలం కొప్పునూరు గ్రామ సర్వేయర్ మూడవత్ హరినాయకును ఎన్నుకున్నట్లు అధికారులు తెలిపారు.
ఈ సందర్భంగా మాచర్ల తహసిల్దార్ కిరణ్ కుమార్ కొప్పునూరు గ్రామ సర్వే మూడవత్ హరి నాయక్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం ప్రభుత్వ చీఫ్ విప్ జీవి- ప్రజా దర్బార్ కు వినతుల వెల్లువ



**వినుకొండ మేజర్ న్యూస్ :** ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ నియోజకవర్గ ప్రజల కోసం చీఫ్ విప్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా దర్బార్ కు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు ప్రజా దర్బార్ కు హాజరై వారి సమస్యలను చీఫ్ విప్ జీవి ఆంజనేయులుకు విన్నవించుకున్నారు. ప్రతి ఒక్కరి సమస్యను అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపుతానని చీఫ్ విప్ జీవి పేర్కొన్నారు. 52 అర్జీలు వచ్చాయి వినుకొండ పట్టణముతోపాటు గ్రామాల్లో పింఛన్లు, భూ సమస్యలు, తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వివిధ వర్గాల ప్రజలు విన్నవించారు. ఫిర్యాదులను పరిశీలించిన చీఫ్ విప్ జీవి ఆంజనేయులు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కూటమి పాలనలో ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని వివరించారు. సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా నిర్వహిస్తూ ప్రజా ప్రభుత్వం గా ప్రజల మన్ననలు పొందిందన్నారు.

## ఆరుద్రోత్సవం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకములు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి దేవస్థానము, కోటప్పకొండ క్షేత్రము నందు ది.06-12-2025 శనివారము న ఆరుద్రోత్సవం సందర్భంగా రాత్రి గం? 12.00లకు జ్యోతి దర్శనం, అనంతరం శ్రీ త్రికోటేశ్వరస్వామి కి మహన్యాసపూర్వక మహారుద్రాభిషేకము జరుగుతుందని దేవస్థాన సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి డి. చంద్రశేఖర్ తెలిపారు. అనంతరం మాట్లాడుతూ స్వామివారికి ఆవుపాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనె, పంచదార, సుగంధ ద్రవ్యములు, విభూది, గంధం, కుంకుమ, తైలం, అన్నాభిషేకం అనంతరం స్వామి వారికి విశేష అలంకరణ జరుగుతుంది. ఆరుద్రోత్సవము సందర్భముగా సాంస్కృతిక కార్యక్రములు ఏర్పాటు నిర్వహిస్తారు. దక్షిణామూర్తి మాలా విరమణ చేయు స్వాములకు మరియు భక్తులకు అన్నసంతర్పణ ఆలయ ప్రాంగణము నందు దాతల సహకారముతో ఏర్పాటు చేస్తారు. ఈ అన్న సంతర్పణ కార్యక్రమను తాళ్ళ వెంకటకోటిరెడ్డి, స్వాతి మెడికల్ ఏజన్సీస్, నరసరావుపేట శీలం జయరామిరెడ్డి, సీకో బయోటెక్స్, విజయవాడ, అల్లు రమేష్, శివశక్తి పోల్స్ ఇండస్ట్రీస్, నరసరావుపేట వారు దాతలుగా వ్యవహరిస్తారని తెలిపారు. అలాగే ది. 07-12- 2025 ఉదయం గం।। 8.00 నుండి యాగశాల నందు గణపతి హెూమము, రుద్ర హెూమము, శాంతి హెూమ ము మరియు వాస్తు హెూమము, పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయని డి. చంద్రశేఖరరావు తెలిపారు.

## డాక్టర్ కోడెల శివప్రసాద రావు క్రీడా ప్రాంగణంలో పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం సత్తెనపల్లి రోడ్డులో గల డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన అక్కడ ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రాంగణం వద్దకు వచ్చిన స్థానిక ప్రజలతో సరదాగా మాట్లాడుతూ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. యువతకు మెరుగైన క్రీడా సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఈ స్టేడియం అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్యేను ఆప్యాయంగా అభినందిస్తూ, ఆయన నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజలకు మరింత చేరువయ్యేలా పంచాయతీరాజ్ వ్యవస్థ



వర్చువల్ గా నూతన డి.డి.ఓ కార్యాలయం ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**గుంటూరు, జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** ప్రజలకు మరింత చేరువయ్యేలా పంచాయతీరాజ్ వ్యవస్థను తీసుకురావడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. "రాష్ట్రంలో 70 శాతం గ్రామాలే ఉన్నాయి. గ్రామీణ ప్రజానీకానికి పాలనా పరంగా సులభంగా, సత్వరంగా సేవలందించాలనేది ప్రధానం. ప్రభుత్వం అందించే సంక్షేమంతో పాటు, అభివృద్ధిని గ్రామీణ ప్రజలకు పారదర్శకంగా అందించడానికి డివిజనల్ డవలప్మెంట్ (డీడీఓ) కార్యాలయాలు వారధిలా పని చేస్తాయ'ని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఒకేసారి రాష్ట్రంలో 77 డీడీఓ కార్యాలయాలను ప్రారంభించడం శుభ సంకేతమని తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేలా, నూతన మార్పులతో జీవో నంబరు 57, 58ను అనుసరించి రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 77 డీడీఓ కార్యాలయాలను వర్చువల్ పద్ధతిలో ఉప ముఖ్యమంత్రి చిత్తూరు నుంచి గురువారం ప్రారంభించారు. గుంటూరు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ టి. క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, రాష్ట్ర పంచాయతీరాజ్ ఆదనపు కమిషనర్ నాగార్జున హాజరయ్యారు.

## బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా షేక్ సాంబశివరావు నియామకం



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** భారతీయ జనతా స్థానిక జిల్లా కార్యాలయం వాజ్పేయి భవన్లో బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా షేక్ సాంబశివరావుని నియమిస్తున్నట్టు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మైనార్టీల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందరికీ చేరవేసే విధంగా తెలియజేసి మైనార్టీలను భారతీయ జనతా పార్టీలో భాగస్వాములు చేస్తూ ఎక్కువమంది మైనార్టీలలో విశ్వాసం కలిగిస్తూ వారినందరిని పార్టీలో బలోపేతం చేయాలని దశా దిశా తెలియజేయడం జరిగింది. నూతనంగా నియమితులైన మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు షేక్ సాంబశివరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న సంక్షేమ పథకాలను అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి ఫలాలను కూడా మైనార్టీలకు చేరవేసే విధంగా పనిచేస్తూ మైనార్టీల కోసం భారతీయ జనతా పార్టీ తీసుకువచ్చిన కార్యక్రమాలను పథకాలను వారికి తెలిపి భారతీయ జనతాపార్టీకి మైనార్టీ మోర్చా అండగా ఉంటుందని పార్టీలో పెద్దలందరినీ కలుపుకుంటూ పనిచేస్తానని తెలియజేయడం జరిగింది. నా నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి, మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ భాషా, జిల్లా అధ్యక్షులు చెరుకూరు తిరుపతిరావు, పార్లమెంటు సంయోజక్ భీమినేని చంద్రశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు యడ్లపాటి స్వరూపారాణి తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మైనార్టీ మోర్చా నాయకులు అబ్దుల్ కుద్దూస్, షేక్ రఫీ, గౌస్ పీరా, షేక్ బాషా, చరక కుమార్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బజరంగ్ రామకృష్ణ, తోట శ్రీనివాస్, దేసు సత్యనారాయణ, కార్యదర్శులు నారాయణరెడ్డి, దానబోయిన శివయ్య పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## కొణిజేటి రోశయ్య నాలుగో వర్ధంతి వేడుకలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని వాసవి కన్యకా పరమేశ్వరి సత్రం నందు రోశయ్య నాలుగో వర్ధంతి వేడుకలను ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు చండూరు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. . రోశయ్య చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అన్నవరపు సత్యనారాయణ ,ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు చుండూరు ఉమామహేశ్వర రావు ,మండల కమిటీ సభ్యులు చుండూరు మోహన్ కుమార్, చండూరు లక్ష్మణ్ కుమార్ ,దుంప కళ్యాణి ,సిహెచ్ నాగకోటి కుమార్, కే రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రతి పాఠశాలలో మెగా పి.టి.యం

## - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (మెగా పి.టి.యం) జిల్లాలో అన్ని యాజమాన్య పాఠశాలలు, కళాశాలల్లో శుక్రవారం పెద్ద ఎత్తున నిర్వహిండం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. మెగా పి.టి.యంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రతి పాఠశాలలో పండుగ వాతావరణంలో తల్లిదండ్రులతో సమావేశం జరుగుతుందన్నారు. మెగా పి.టి.యం 3.0 ను ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఇద్దరు పాల్గొనాలని కోరారు. పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు, దాతలు, ఇతర ప్రజాప్రతినిధులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు అందరూ పాల్గొంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాలలో చేపట్టుతున్న కార్యక్రమాలు - ఉపాధ్యాయులు ప్రగతి నివేదన పత్రం (HPC) ను తల్లిదండ్రులకి ఇచ్చి విద్యార్థి ప్రగతిని వివరిస్తారని, ప్రభుత్వము కొత్తగా ప్రవేశపెట్టిన అసెస్మెంట్ పుస్తకాలలో నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక పరీక్షల పుస్తకాలను తల్లిదండ్రులకు పరిశీలనా నిమిత్తం ఇవ్వడం జరుగుతుందని, విద్యార్థుల మార్కులను తల్లిదండ్రులు వారి మొబైల్ లో లీప్ యాప్ ద్వారా ఎలా చూడవచ్చునో తెలియజేస్తారన్నారు.


ప్రధానోపాధ్యాయులు పాఠశాల ప్రగతి నివేదికను సమావేశంలో తెలియజేస్తారని, పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సంసిద్ధతకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న 100 రోజులు కార్యక్రమం వివరాలను తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరిస్తారని చెప్పారు. పాఠశాల కమిటీ సభ్యులు, అతిథులు, దాతలు పాఠశాల ప్రగతికి చేపట్టవలసిన కార్యక్రమాలను చర్చిస్తారని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాన్ని అందరూ స్వీకరించిన తరువాత కార్యక్రమం ముగుస్తుందన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలపై ఉదయం 11 గంటల వరకు చర్చిస్తారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ పాల్గొని విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి, పాఠశాల పురోగతికి తగిన సలహాలు, సూచనలు అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవితను తీర్చిదిద్దుటకు ఒక గొప్ప కార్యక్రమం అన్నారు. జిల్లాలో విజయవంతంగా నిర్వహించే ఆదర్శంగా నిలవాలని అన్నారు. తల్లిదండ్రులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ మీడియా ప్రతినిధుల సమావేశంలో ఇరవై సూత్రాల కార్యక్రమల అమలు (స్వర్ణాంధ్ర - వికాసిత్ భారత్) ఛైర్మన్ లంకా దినకర్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి పాల్గొన్నారు.

# జగన్ ఒక దొంగల ముఠా నాయకుడు, పరకామణి కేసులో జగన్ ఏ-1 ముద్దాయి

- సంక్షేమ పాలనపై విమర్శలు చేసే నైతికత వైసీపీకి లేదు
- రైతన్న మీకోసం లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు విమర్శ

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజక వర్గంలోనీ రొంపిచర్ల మండలం ఆరేపల్లి గ్రామంలో రైతన్న మీకోసం మన మంచి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహిం చారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక అక్రమాలు, అన్యాయాలకు తెరపడుతు న్నాయని, ముఖ్యంగా పరకాలమణి దొంగతనం కేసులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్నారని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం సంచలన ఆరోపణలు చేశారు. రొంపిచర్ల మండలం ఆరేపల్లి గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణి కేసు, తిరుమల హుండీలో దాచిన భక్తుల దక్షిణాల దొంగతనం మరియు దుర్వినియోగం సంబంధించిన సంచలన కేసులో జగన్మోహన్ రెడ్డి ఏ-1 నిందితుడిగా ఉన్నాడని అన్నారు. ఆయన బంధువులు, మాజీ టీటీడీ అధికారులు కూడా ముఖ్య నిందితులుగా ఉన్నారన్నారు.. ఇంత పెద్ద కేసు ఉన్నప్పటికీ వైఎస్సార్సీపీ నాయకత్వం ఇంకా తీరు మార్చుకోలేదు. దుర్మార్గపు ఆలోచనలతోనే ముందుకు సాగుతోంది. అలాంటి ఆలోచనలు ఉంటే ప్రజలు ఎప్పటికీ క్షమించరు. అందుకే 2024 ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు" అని డాక్టర్ అరవింద బాబు ధ్వజమెత్తారు. గత వైఎస్సార్సీపీ పాలనలో గోవా మద్యం, కల్తీ మద్యం బలవంతంగా అమ్మించి ఎంతో మంది ప్రాణాలు బలిగొన్నారని, అనేక



కుటుంబాలు నాశనమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం నాణ్యమైన మద్యం సరఫరా చేస్తుంటే, దానిపై కూడా వైఎస్సార్సీపీ బురద జల్లే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరేపల్లి గ్రామంలో గతంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు, గంజాయి కేసులు బనాయించి తీవ్ర ఇబ్బందులు పెట్టారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామంలో శాంతి నెలకొని, ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో గడపగడపకు తిరిగిన ఎమ్మెల్యే కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలను వివరంగా రైతులకు తెలియజేశారు.

# తెలుగు రాష్ట్రాల పరిధిలో ఘంటసాల పాటల పోటీలు






ఘంటసాల పాటల పోటీలు

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాల పరిధిలో ఘంటసాల వర్ధంతి సందర్భంగా పాటల పోటీలు నిర్వహించారు. పిడుగురాళ్ల జానపాడు రోడ్డు లోని శ్రీ వాసవి కళ్యాణ మండపం నందు గురువారం రాగ సుధా కళాపరిషత్ పిడుగురాళ్ల వారి ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ఉభయ తెలుగు రాష్ట్రాల పరిధిలోని సుమారు తమ ఎంట్రీలను పంపడం జరిగింది. ఫైనల్ పోటీలకు 49 మంది పోటీ పడ్డారు. వీరిలో మొదటి బహుమతి పాలెపోగు రామారావు చింతపల్లి పల్నాడు జిల్లా, ద్వితీయ బహుమతి వెంగళ మైథిలి మిర్యాలగూడ తెలంగాణ, తృతీయ బహుమతి జూపూడి కోటేశ్వరరావు పెదనందిపాడు గుంటూరు జిల్లా బహుమతులు కైవసం చేసుకోవడం జరిగింది. కన్సలేషన్ బహుమతులు పొందిన వారిలో సునీల్ కుమార్ విశాఖపట్నం, ఎం మాధవి విజయవాడ, కె శరభయ్య మఠంపల్లి తెలంగాణ, కె సుగుణ గుంటూరు, సరస్వతి మిర్యాలగూడ తెలంగాణ, గారపాటి రాజకుమార్ చిలకలూరిపేట పల్నాడు జిల్లా, ఈ పోటీలో పాల్గొన్న గాయని, గాయకులు మధురమైన పాటలు పాడి ప్రేక్షకులను ఉర్రూతలు ఊగించారు. ఆహుతులు గత జ్ఞాపకాలలోకి వెళ్లిపోయారు. ఇటీవల కాలంలో ఇటువంటి పోటీలు జరుగుతున్నాయని ప్రేక్షకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జడ్జిలుగా ఆడపు విశ్వేశ్వరరావు, కుంచాల సాంబయ్య, తూనుగుంట్ల శ్రీను వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ వైద్యులు డాక్టర్ కెవి సుబ్బారావు, జిల్లా వాణిజ్య సెల్ అధ్యక్షులు పాండురంగ శ్రీను, డాక్టర్ ఆల సాంబశివరావు, వడ్లమూడి వెంకయ్య చౌదరి, విజేతలకు బహుమతులు అందించారు.

# వ్యాసరచన పోటీల్లో గెలిచినవారికి సర్టిఫికెట్లు బహూకరణ



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని మార్కెటింగ్ యార్డ్ ప్రక్కన గల షిరిడి సాయి పర్తి సాయి ఆలయ కమిటీ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థు నులకు సర్టిఫికెట్లను ప్రధానం చేసేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.శుభ దేవిని కలిశారు. గత నెలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థు నులకు మెడల్స్ సర్టిఫికెట్లను ఇచ్చేందుకు షేక్.అలీ ఖాన్ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఎస్ శోభా.దేవి తో చర్చించారు.

# గౌడ కులస్తుల సమస్యలకు సాను కులంగా స్పందించిన వెనకబడిన తరగతుల కమిషన్ మెంబర్ తనూజారాణి







**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** సర్దార్ సర్వాయి పాపన్న - సర్దార్ గౌతు లచ్చన్న.. గౌడ్ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ వెనుకబడి తరగతుల కమిషన్ సూచన మేరకు, ప్రభుత్వ రికార్డులు ప్రకారం గౌడ కులాన్ని వివిధ పేర్లతో (గమళ్ల, గౌండ్ల, కలాలి తదితర) ఉండటం వలన, గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం జరిగింది. గౌడ అనే ఒకే పేరుతో ప్రభుత్వ రికార్డులు మార్పు చేసే విధంగా ప్రభుత్వానికి సిఫారసు చేయవలసిందిగా కోరడం జరిగింది. స్పందించిన వెనుకబడిన తరగతుల కమిషన్ మెంబర్ తనూజారాణి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో యామా మురళి గౌడ్ రాష్ట్రఅధ్యక్షులు గౌడసంక్షేమ సంఘం,మోర్ల వెంకటకృష్ణ గౌడ్ ట్రెజరర్, కుక్కల రాంప్రసాద్ గౌడ్ ప్రధాన కార్యదర్శి,అనుమోలు ఏడుకొండలు గౌడ్ గౌరవ అధ్యక్షులు,పామర్తి జయ ప్రకాష్ గౌరవ అధ్యక్షులు, ఆర్ టి డి డి.ఎస్.పి ఈడే అశోక్ కుమార్ గౌడ్ సంఘం రాష్ట్ర నాయకులు, వీరంకి రామచందర్ రావు గౌడ్, గౌడ్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఫలాలు ప్రజలకు చెరువు కావాలి

- డిడిఓ వ్యవస్థ ద్వారా మెరుగుపడునున్న పర్యవేక్షణ
- కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పరిపాలనను ప్రజలకు మరింత చెరువు చేసేందుకే స్థానిక సంస్థలకు జవసత్వాలు నింపుతున్నామని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవనీయ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ 77 డిడి ఒ కార్యాలయాలను వర్చువల్ గా ప్రారంభించారు. పట్టణం మెయిన్ రోడ్ నందు లిడివిజనల్ అభివృధి అధికారి వారి కార్యాలయం ను శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ముందుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిఎల్ వో రాజగోపాల్ , పార్టీ నాయకులు దరువూరి నాగేశ్వరరావు, ఎంపీపీ జై బూన్ బి, ఎంపీడీవోలు శ్రీనివాసరెడ్డి పి రత్నం, ప్రభుత్వ అధికారులు, కూటమి నేతలు తదితరులు ఉన్నారు.

# నేడు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని జిల్లా పరిషత్ మరియు ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీధర్ మాట్లాడుతూ ఈనెల ఆరో తేదీ నుండి స్పెషల్ ప్రోగ్రాం ఏర్పాటు చేస్తున్నామని 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించి పాఠశాలల్లో విద్యాభ్యాసంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి మూడు నెలల పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తామని ఆయన అన్నారు. ఈ మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్కు వారి యొక్క తల్లిదండ్రులు కూడా ఆహ్వానించి వారికి దీనిపై అవగాహన కలిగిస్తామన్నారు ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు, గ్రామ దాతలు వివిధ శాఖల అధికారులు పాల్గొంటారు. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు అందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116